నడతేసిన సంకెళ్లు!

చిన్నకథ

రచన: వై. సి. హెచ్. రామమూర్తి

"జ్వరం బాగావుంది. కడుపే బాబూ! మా మామయ్య రాగానే మందు తెమ్మంటాను" అంది. అత్తయ్య వా మనుమరాలి నెలు పెట్టి జ్వరం చూస్తూ.

"మంచి పెరుగు అక్కరలే దత్తయ్యా. రొట్టె ఖచే తగ్గిపోతుంది" అన్నాను. ప్రక్కకు తిరిగి దుప్పటి ముసుగుపెట్టుకుంటూ.

"తగ్గిపోతే యింకేం కావాలి వాయినా" అంది అత్తయ్య దిగాలుగా.

నే నంటే అత్తయ్య కు చాల ప్రేమ. అదెలా మేనమామ భార. వాళ్లకు పిల్లలు లేరు. మేనమామ చిన్నప్పుడు నన్ను వాళ్లయింటే దగ్గరే వుంచి పరిపాలించారు. కన్న కొడుకుకంటే యెక్కువగా చూసేది నన్ను అత్తయ. వాళ్ళ వూరు లోనే స్కూలు ఫైనలు పాసయాను. ఆ తర్వాత కాలేజికి కాకినాడ, తర్వాత మద్రాసు వెళ్ళవలసి జరిగింది.

ఎమ్. ఎ. పాసయిన తర్వాత ఫ్రెండ్ గీతా ఢిల్లీ వెళ్లిపోయాడు. చాలకాలంనుంచి పరుగుల్లోనే నివసిస్తూ వచ్చాను.

ఈ వా పరప్రాంత నివాసంలో ఆమే అనుభవాలు కలిగాయి. జీవితపు రీతిలో కొంతలు కొంత వరకు చూశాను. తత్వలితంగా జీవితం మీద ఒక విధమైన కుతకన భావం యేర్పడింది. ఎటు చూసినా యేదో రకమైన బాధపడే మానవులే తారసపడ్డారు నా జీవితంలో. దుఃఖ సాగరంలో మునిగిపోయాడు మానవుడు! దీనికి కారణం అనేక బాదర బందీల మధ్య యిరుక్కుపోతున్నాడు. మానవుడు. అన్నిటికన్న ముఖ్యమైనది సంసారం. "సంసారి దుఃఖి, బ్రహ్మచారి సుఖి" అని నా చిన్నప్పుడు నాకు ప్రవచనాలు చెప్పిన శాస్త్రిగారు అంటూండేవారు గయా శీ భార్య బాధపడలేక. ఆయన మాటలు నా చెవుల్లో ఎప్పుడూ గింగురు మంటూటాయి.

క్షణభంగురం జీవితం! బ్రతికే యీ కొద్దికాలం యే చీకూ చింతా లేకుండా బ్రతకాలి. అందుకే పెళ్లి పెడాకులు చేసుకుని సంసారపు వూబిలో దిగకుండా నిశ్చింతగా బ్రహ్మచారి జీవితం గడపాలని నిశ్చయించుకున్నాను.

"బ్రహ్మచారిగా వుండగలవా?" అని యెవరైనా అడిగితే, "పాలు దొరికేటప్పుడు ఆవును మేపవలసిన పనేముంది?" అనేవాణ్ణి.

నా మటుకు నేను సుఖంగా జీవిస్తున్నాను ఢిల్లీలో. కాని, వివాహ విషయంలో నా నిశ్చయం మా అమ్మ, నాన్న, తదితర బంధువుల్ని కలవరపెట్టింది. వాకు అనేక రకాలుగా పుత్రరాలు, వ్రాసేవారు. కాని, నా నిశ్చయం మారలేదు.

ఒకసారి సెలవుపెట్టి యింటికి వెళ్లాను.

"ఆకలివేస్తోంది. అన్నం తినిస్తానం యాయ్"

"ఒద్దు నాయినా. ఈ ఒక్కరోజు కాఫీ తాగి వుంటే రేపటికి జ్వరం పూర్తిగా తగ్గిపోతుంది. రేపు అన్నం తినవచ్చు" అంది చంటి పిల్లడికి నచ్చచెప్పినట్లుగా.

"అయితే నీ యిష్టం."

"కాఫీ యిప్పుడే కాయమంటావా?"

"ఊ" అన్నాను.

ఆమె వెళ్లిపోయింది. ముసుగు నుంచి అడిగా:

"అత్తయా!" అన్నాను.

"ఏం?" అంటూ ఆమె దగ్గరకు వచ్చింది.

"ఇంత క్రితం నాకు పెండ్లి యిచ్చిన అమ్మాయి యెవరు?"

"ఏం? కొండపల్లి అమ్మాయి నచ్చిందా యేమిటి నీకు?" అంది అత్తయ్య నవ్వుతూ.

"అబ్బబ్బ! ఎక్కడి కెళ్లవా యీ గొడవ తప్పేటట్టు లేదు. ఎవరని అడిగాను,అంతే!"

"మా కాపిడా చెల్లెలు రాధమ్మ పెద్ద కూతురు. పేరు పద్మ. చూసిపోదామని వచ్చింది."

"చదువుతోందా యేమిటి?"

"ఇంటర్‌మీడియట్ చదువుతోంది."

"సరేలే" అన్నాను.

అత్తయ్య ముసి ముసి నవ్వులు నవ్వుకుంటూ లోపలి కెళ్లి పోయింది.

కాస్సేపటికి కాఫీ ఆ అమ్మాయి తీసుకు వచ్చింది.

"కాఫీ వేడిగా వుంది. చల్లారబెట్టి ఇవ్వనా?" అంది పద్మ తలవంచుకుని కొంచం సిగ్గుపడుతూ.

"అత్తయ్య యేం చేస్తోంది?"

"వంటచేస్తోంది."

"అయితే, చల్లారబెట్టు" అన్నాను ఆమె వంక తదేకదీక్షతో చూస్తూ.

ఆమె తలవంచుకునే కాఫీ చల్లారబెట్టి, నేను కాఫీ త్రాగిన తర్వాత గ్లాసు తీసుకుని వెళ్లిపోయింది. వాపేవు మాడదేమిటి? సిగ్గు కాబోలు!

కాకినాడలో చదువుకుంటున్నప్పుడు కాబోలు, ఒకసారి వాళ్ల యింటి కెళ్లాను. అప్పుడు యీ అమ్మాయి చిన్నపిల్ల. అత్తయ్యద్వారా బంధుత్వం మూలాన తర్వాత వాళ్లయింటి కెళ్లవలసిన పని కలుగలేదు.

ఇప్పుడు చాల పెద్దయింది పద్మ. కాలేజి చదువుతోబాటు మంచి నాజూకు వచ్చింది. అమ్మాయికి. నవీన పద్ధతిలో ముస్తాబు కాకపోయినా, చాల చక్కగా, సింపిల్‌గా తయారయింది పద్మ. ఉత్తరాది ఆడవాళ్లలా పనువు వచ్చిన దేహచ్ఛాయ లేకపోయినా, చామనచాయ దేహంతో ఆకర్షణగానే వుం దామె.

ఉత్తరాది ఆడవాళ్లు ఆజంతా బొమ్మల్లా అందంగా వుంటారు. కాని, వాళ్ల్లో స్త్రీత్వం ఆట్టే కనబడదు. పద్మ ముఖంలో చెప్పలేని ఆకర్షణ వుంది. కాని, యేం లాభం? పెళ్లి చేసుకోకూడ దనుకున్నవాడికి యీ వర్ణనంతా ఎందుకు ?

మూడవరోజు సత్యం వచ్చుకున్నాను. జ్వరం పూర్తిగా తగ్గిపోయింది. అత్తయ్యతోబాటు పద్మ కూడా నాకు పరిచర్య చేస్తోంది. అడిగిన దానికి సమాధానం చెప్పడం తప్ప ఆమె కల్పించుకుని మాట్లాడ్డం లేదు. ఆమె 'రిజర్వుడు'గా వుండడం నాకు బాధ అనిపించింది. నేనే 'ఇనిషియేటివ్' తీసుకుని మాట్లాడ్డం మొదలెట్టాను.

"ఏం చదువుతున్నావు పద్మా?"

"అత్తయ్య చెప్పింది గా."

"అదికాదు. ఇంటర్ యెన్నవ వంచత్సరం అవి?"

"సెకండియర్."

"బావుంది. తర్వాత ఏం చెయ్యాలనుకుంటున్నావు?"

"మా అమ్మా నాన్నా ఒప్పుకుంటే బి.ఎస్‌సి. చదవాలనుంది."

"బి. ఎస్‌సి. తదివి యేం చేస్తావు?"

"ఏమో!" అంది శూన్యంలోకి చూస్తూ.

"నాకు తెలుసు. పెళ్లి చేసుకుంటావు. అంతేనా?" అన్నాను ఆమె కళ్లల్లోకి చూస్తూ.

ఆమె సిగ్గుపడి తుర్రుమని పారిపోయింది. పెళ్లి అంటే అంత సిగ్గెందుకో!

పద్మ వలకీ అయిన వక్కటి చదువుకున్న పిల్ల. అవ్యక్తమైన బాధతో ఆలోచన ప్రవాహంలో కొట్టుకుపోయాను.

'ఏమిటి ప్రభో స్త్రీ—పురుషుల యీ పరస్పర ఆకర్షణ! ఒద్దనుకున్నా తప్పదా యీ సంకెళ్లు? నే నేం పాపం చేశానయా జీవ జీవా?' అంటూ భగవంతుణ్ణి ప్రార్థిస్తూ పడుకున్నాను.

"మందు కలిపి యివ్వనా" అంది పద్మ.

ఆమె కళ్లల్లోకే సూటిగా చూశాను. నా చూపులు భరించలేకపోయింది కాబోలు తల వంచుకుంది.

"పద్మా! ఇంకా యెన్నాళ్లుంటా విక్కడ?"

"ఏం?" అంది త్రీగంట చూస్తూ.

"ఏం లేదు."

"పదిరోజుల వరకూ వుంటాను" అంది మందు గ్లాసులో పోసి కలుపుతూ.

"నే నొక విషయం అడుగుతాను. నీవు మరొక విధంగా అనుకోకుండా సమాధానం చెబుతావా పద్మా?"

"చెబుతాను" అంది నెమ్మదిగా.

"నన్ను పెళ్లి చేసుకోవడం నీకు యిష్టమేనా?" అన్నాను సూటిగా ముసుగులో గుడ్డు లాట యిష్టంలేక.

ఆమె ముఖం సిగ్గుతో యెరుపెక్కిపోయింది. నా కళ్లల్లోకి సూటిగా చూసింది. ఆమె కనురెప్పలు వాలిపోయాయి.

"ఇష్టమే" అని అత్తయ్య దగ్గరకు వరుగెత్తింది పద్మ.

నా హృదయ భారం తీరిపోయింది. పద్మలాంటి చక్కని పిల్లను భార్యగా పొందబోయే నా అదృష్టం తలుచుకుని ఆనంద సాగరంలో మునిగిపోయాను.

"అయితే, పద్మను పెళ్లి చేసుకుంటావా?" అంది అత్తయ్య నేనేదో పెద్ద నేరంచేస్తున్నట్లు.

"ఏం చేసుకోకూడదా?" అని యెదురు ప్రశ్న వేశాను.

"అంతకన్న కావలసిం దేముంది నాయినా! ఈ విషయం తెలిస్తే మా అమ్మ, నాన్న చాల సంతోషిస్తారు" అని లోపలి కెళ్లిపోయింది అత్తయ్య.

పొందబోయే సంసార సుఖాన్ని వూహిస్తూ కళ్లు మూసుకు పడుకున్నాను. పద్మ నేను నిదురపోయా ననుకొని నే నున్న గదిలోకి వచ్చి ఏమిటో చెతుకులోంది.

"ఏమిటి చెతుకుతున్నావు?" అన్నాను మంచంమీది నుండి లేస్తూ.

"ఏం లేదు" అంది కొంచం కంగారుగా.

"అత్తయ్య ఎక్కడి కెళ్లింది?"

"వస్తుంటే."

"అయితే నీ బి. ఎస్‌సి. విషయం నూరేళ్ల మాటే?"

"ఇక చదవను."

"ఏం?"

"ఏం లేదు."

"పెళ్లయ్యేవరకూ చదవాలని కున్నాన్నే నాయినా" అన్నాను నవ్వుతూ.

"మీరు పిల్లి తొలికే వరకూ బ్రహ్మచారి సహవాసమిట్టుంటే" అంది వాపైపు విలేనిగా చూస్తూ. నన్ను నెట్టివేస్తూ చెయ్యి విదిలించుకుని పారిపోయింది పద్మ.



నిజామాబాద్ జిల్లా రుద్రూరు గ్రామంలోగల వ్యవసాయ పరిశోధన కేంద్రం రజతోత్సవం సందర్భంగా ఏర్పాటు చేయబడిన చెరకు ప్రదర్శనాన్ని గత 2 వ తేదీన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు చూడడం

వ్యాసపీఠం

ప్రసిద్ధ పత్రికా రచయిత, ప్రఖ్యాత గ్రంథకర్త కుందూరి ఈశ్వరదత్తు

శారీరక, మానసిక శక్తులు సమాత్రం సడలకుండా అరవై సంవత్సరాల జీవయాత్ర సాగించిన వ్యక్తిగారవయితలను—విదేశీయులమాట ఏమిటి బా—ఇండియాలో మాత్రం వ్రేళ్లపై లెక్కించవచ్చు. మన దేశంలో జర్నలిస్టుల జీవితం దినదినగండమే కాని నిరువధికం కాదు. విశేషించి, సంపాదకుని స్థానమందుకున్న పత్రికా రచయిత ఏపాటి స్వతంత్ర ప్రవృత్తికం వాడైనా అట్టి వృత్తి నిరుద్యోగి పాలగల అవకాశాలే ఎక్కువ. అట్టిదుర్గేత, పత్రికా రచన ప్రధాన వృత్తిగా మూడు దశాబ్దాలు విజయయాత్ర సంపూర్ణ శారీరక, మానసిక సంపదతో, సుదీర్ఘ సాహసంతో ఇటీవల న్యూఢిల్లీలో ఏప్రిల్ నెల నమస్కార షష్టిపూర్తి మహోత్సవం జరుపుకున్న ప్రసిద్ధ పత్రికా రచయిత, ప్రఖ్యాత గ్రంథకర్త శ్రీ కుందూరి ఈశ్వరదత్తు గారు నిజంగా అభినందనీయులు.

పత్రికా రచనలో జీవితం ఎందు వారడమే కాక, సర్ పి. సి. చింతామణివంటి ప్రతిభావంతునిచే స్థాపించబడి, ఉత్తరప్రదేశ్ రాజకీయాలకు రూపురేఖలు దిద్దిన 'లీడర్' పత్రికకు సంపాదకత్వం వహించడమేమి, గ్రంథకర్తగా పి. జి. గార్డినర్, ఇ. పి. లూకస్, సర్ ఫిలిప్ గిబ్స్, ఎడ్మండ్ బ్లాండెల్‌వంటి ఆంగ్ల పండితుల మన్ననలను అందుకొనడమేమి, సర్ తేజ్ బహదూర్ సప్రూ, సర్ మిర్జా ఇస్మాయిల్ లాంటి రాజ్యాంగవేత్తల ప్రీతి విశ్వాసాలను విశేషంగా చూరగొనడమేమి, రాధాకృష్ణన్, రాజగోపాలాచారి, సి. ఆర్. రెడ్డి, సి. పి. రామస్వామి అయ్యర్, సి. వి. రామన్, సచ్చిదానంద సిన్హా, కె. యం. పణిక్కర్ ప్రభృతుల ప్రశంసలకు పాత్రుడు కావడమేమి శ్రీ ఈశ్వరదత్తుగారి భాగ్యవిశేషం. కాదు! వారి సర్వతోముఖ ప్రజ్ఞకు ప్రబల నిదర్శనం.

శ్రీ దత్తుగారి షష్టిపూర్తి మహోత్సవ సందర్భంగా గత సెప్టెంబర్ 27 వ తేదీ న్యూఢిల్లీలో జరిగిన బహిరంగ సభలో ఇండియా హైకోర్టుల్ మాజీ న్యాయమంత్రి శ్రీ గోవిందవల్లభ పంత్‌చే ఆంగ్ల భాషలో "ఈశ్వర దత్ సిక్స్‌టీ యత్ బర్త్ డే కమెమొరేషన్ సొసైటీ" (ఈశ్వరదత్తు షష్టిపూర్తి సంస్మరణ సంచిక) ఆవిష్కరించబడింది. దానిలో వివిధ విషయాలపై భోగరాజు పట్టాభి సీతారామయ్య, పి. ఎన్. సప్రూ, న్యాయమూర్తి పి. వి. రాజమన్నార్, సర్దార్ పణిక్కర్, డాక్టర్ సందలాల్ చతుర్జీ మొదలైన ప్రముఖులు వ్రాసిన వ్యాసాలున్నాయి. శ్రీ ఈశ్వరదత్తుగారి బహుముఖ జీవితంలోని గుణ విశేషాలను వివరిస్తూ డాక్టర్ కె. ఆర్. శ్రీనివాస అయ్యంగార్, ప్రొఫెసర్ హెరెన్ ముఖర్జీ, ఎన్. రఘువీరయ్యర్ కోటంరాజు రామారావు, ఎం. చలపతిరావు, కాసా సుబ్బారావు, వి. ఆర్. నార్ల, డి. ఆంజనేయులు మొదలైన ప్రముఖ రచయితల అనుభవాలు కూడా వున్నవి.

ఈ పుస్తకంలో పలువురు వ్యాసకర్తలు పేర్కొన్నట్టు ఆరవై సంవత్సరాల గడిచిన ఈశ్వరదత్తుగారి యౌవనోత్సాహానికి హేతు వేమిటి? అంద కు శ్రీ దత్తుగారి పరిచయ భాగ్యం అమరిన వారందరూ చెప్పజాలిన కారణమొక్కటే: మిత్రులతో, పుస్తకాలతో వారికి గల అనురాగ బంధం. మిత్రులవల్ల, పుస్తకాలనుంచి వారి పలె జీవితమాధుర్యాన్ని పొందగల్గిన వారు ఎందరో లేరు. వల్లనేలా స్నేహితులు తిన్ను నిరిపేక్షించి వుండాలి. వారితో తాను ఇష్టాగోష్ఠి సాగించాలి. మృష్టాన్న భోజనాలతో వారిని తృప్తిపరచాలి. మార్కెట్‌లోకి వచ్చిన కుంచి పుస్తకాన్నిటిని కొనాలి. కొన్నవానిని జాగ్రత్త పరంవకుండా క్షుణ్ణంగా చదవాలి. చదివిన వానిని కొత్తకారు వదలకుండా శ్రద్ధతో భద్రపరచాలి. ఈ రెండు వరదాలు ఈశ్వరదత్తుగారి జీవితానందానికి ప్రధానావలంబనాలు.

ఒక్కవూట దత్తుగారితో కాలక్షేపం జరిగితే చీరువా పుస్తకాలు చదివిన ఫలితం దక్కుతుంది. ఒక్క గంట ఆయనతో బాతాఖానీ ఆరువేల కాయకల్ప చికిత్సకు సమానం.

పత్రికా రచయితలలో పేరుమోసిన గ్రంథకర్తలు కొందరే వున్నారు. పత్రికా రచయితలకు సాహిత్యంతో పరిచయం లేక కాదు. పత్రికా రచన, విశేషించి దినపత్రికల నిర్వహణ, వ్యక్తుల సారాన్ని, శక్తిసామర్థ్యాలను అంతగా పిండుకుంటుంది. అయినా, పట్టుదలతో పరిస్థితులు నెదుర్కొని గ్రంథ రచన సాగించగల కొద్ది మంది జర్నలిస్టులలో శ్రీ ఈశ్వరదత్తుగారు ఆంగ్ల సాహిత్యవేత్తలను సంతుష్టం మెప్పించగల నిష్ణాతను గడించుకొన్నారు.

ఈశ్వరదత్తు తన పాలిని తెలుగు సీరాలో ముంచి వ్రాసినట్లయితే ఆధునికాంధ్ర సాహిత్యానికి అమూల్య రచనలు కొన్ని చేకూరేవి. ఆంగ్లభాష పరిచయం లేని ఆశేషాంధ్రులకు వారి ప్రతిభా విశేషాలు మరింత చక్కగా విశదపడేవి. కనీసం వారి పుస్తకాలు తెనుగులోకి తర్జుమా కావడమైనా అవసరం.

అమెరికా, బ్రిటన్‌లవంటి పాశ్చాత్య దేశాలలో అయితే శ్రీ ఈశ్వరదత్తు పత్రికా రచయితగా, గ్రంథకర్తగా ఇండియాలోకంటె ఎక్కువ మన్నలను పొందే వాడు. వారి పుస్తకాలకు మన దేశంలోకంటె ఎక్కువ ప్రచారం వుండేది. అందుకు సందేహమే లేదు. శ్రీ ఈశ్వరదత్తువంటి పండితులు, ప్రతిభావంతులు ఉద్యోగాలపై ఆధారపడవలసిన పరిస్థితులుండడం దేశానికే నష్టం. ఇంతటున్నా నా జీవితేషం (గ్రంథ రచనకు వినియోగపడగల సదవకాశం ఏర్పడినప్పుడు శ్రీ ఈశ్వరదత్తుగారు ఇప్పటికంటె ఉత్తమ రచనలను ఇంకెన్నటినో సృష్టించగలు తారు.

— రాజు

శ్రీ బ్రహ్మసంహిత

ఉత్తరాపథంతో వ్యాపించిన వైష్ణవ మత శాఖలో ఒక్కటి చైతన్య సంప్రదాయం. దీనికి ప్రవర్తకుడు అవతార పురుషుడైన చైతన్య గౌరాంగస్వామి. ఈ గ్రంథం శ్రీ బ్రహ్మ సంహితలోని సంప్రదాయం మాత్రమే. బ్రహ్మ సంహిత మొత్తం నూరధ్యాయాల మహా గ్రంథ మట. ఈ అధ్యాయం శ్రీ గౌరాంగుడికి పురిలోని తిరువట్టూర్ పల్లణంలోని ఆదికేశవ స్వామి దేవాలయంలో అర్పించిందట. దానిని లోక సంగ్రహార్థం ఉద్ధరించి శిష్యులకు, అనుయాయులకు ఉపదేశించారు. దీనికి మహా వ్యాఖ్యాత చైతన్య సమకాలికుడైన శ్రీ జీవగోస్వామి వ్యాఖ్య రచించారు.

యోగ నిద్రానక్తుడైన కృష్ణుని బాలినుంచి దివ్యపద్మం ఉద్భవించింది. దానిమండి చతుర్వేది అయిన బ్రహ్మ పుట్టారు. భగవంతుని ఇచ్ఛతో ఆతనికి సృష్టి కళ కలిగింది. కాని, ఎదుట అంతా అంధకారం. సృష్టి కార్యోత్సుకుడైన బ్రహ్మ దారీ, తెన్నూ కోసం పరస్పతి కోరికపై కృష్ణుని గూర్చి తపస్సు చేశాడు. అప్పుడు జ్యోతి రూపి, శబ్ద బ్రహ్మమయుడు, అలోక సుందరుడు అయిన గోవిందుడు ప్రత్యక్షమౌతాడు. ఆయన అమృతోపాంతో బ్రహ్మకు గాయత్రీచ్ఛందస్సు తనంతటనే స్ఫురించింది. పిదప ఆతడు వేద సారమైన 'గోవిందమాని పురుషం తమహం భజామి' అని స్తోత్రం చేస్తాడు. కేశవుడు ప్రసన్నుడై బ్రహ్మకు తన తత్వం ఉపదేశిస్తాడు. బ్రహ్మకు అంధకారంలోగి సృష్టి కార్యక్రమానికి పూనుకుంటాడు—ఇది ఈ అధ్యాయంలోని సారాంశం.

దేవనాగరి లిపిలో ముద్రించిన దీన్ని శ్రీమద్ భక్తి సిద్ధాంత సరస్వతి గోస్వామి శాస్త్రగారు ఇంగ్లీషులో మహాదాత్మంగా అనువదించారు. శ్రీమద్ భక్తి విలాస్ తీర్థ గోస్వామి మహారాజ్ దీనిని సంపాదించి గౌడీయమఠం వారిచే ప్రచురింపజేశారు. వైష్ణవ సంప్రదాయ జిజ్ఞాసువులకు ఇది మహోపకారకం అవడంలో సందేహం లేదు.

పుటలు : 200; వెల : రెండున్నర రూపాయలు. ప్రాప్తిస్థానం: చైతన్య మఠ్, శ్రీ మాయాపూర్, నదియా, పశ్చిమ బెంగాల్ రేవు గౌడియ మఠ్, ముద్రాసు—14.



తెలుగు తల్లీ!

"బత్తెమునకు దగిన పాండిత్య పూర్ణులు,
పొందితికి దగిన ప్రవచనమ్ము
బోధలకుమ దగిన బుద్ధిమంతులు నేటి
ఇదులనుండి వెలికి వెడలువారు"

అంటూరు శ్రీ కుంటిమద్ది శేషశర్మగారు. 'తెలుగు తల్లీ' శతకంలో. నిజమే. విద్యావిధానం మారాలని, ఆదర్శి పోవాలి ప్రతి వారూ—ఇండియా ప్రెసిడెంట్ మొదలు వంచాయతీ ప్రెసిడెంట్ వరకు అవడమే కాని, పిల్లకి గంట కొట్టేవారు లేరు. ఈ దయనీయ పరిస్థితిని శర్మగారు శతక సహజమైన పరిశీలక దృష్టితో ఈ శతకంలో వారిని సంభావించి, నేటి విద్యా విధానం, మార్కెట్లలో చదువు, గురు శిష్య సంబంధం, స్వాతంత్ర్య పోరం జాతీయత వైరి తలలు, దేశాభిమానం, పీఠి, విదేశాల పీఠి ప్రవర్తన—వివరించారు. మనస్సుకు హత్తుకొనేట్టు చేశారు. వారన్నట్టు—

"వాలవు కట్టుగుడ్డకును
తాలవు కూటికి పీఠి కిచ్చు జీ
తాలోక పొన్ను మామునకు
తాళిక లేదని, మోపిపట్టి కా
ర్యాలన భావి భారత పు
ర ప్రముఖ ప్రతివర్గ భూర్వపో
షేల వచింప వీరలకు
నిచ్చెడి జీతము దండుగంచునా"

నీతిని తలచుకుంటే గుండె జల్లుమంటుంది. మనదేశం అలాటిది ఇలాటిది అంటూరు చరిత్రకారులు. ఆశోకుని కాలంలో, పార్థుని రాజ్యంలో ఇండ్లకు తాళాలే వేసేవారు కారట. మార్యచంద్రుల సాక్షిగా అప్పిచ్చేవారట. మాటకు తిరుగులేదట. మరి ఒక మాట, ఒక బాణం ఒక పత్నీ వ్రతంగల రాముడు అవతరించిన దేశం కదా మరి? నేడు!

పాలము నీరు చేర్చెదరు
పట్టున నారను, నూని వేతిలో,
లాను దుమ్ము ధూళిని న
రాళత ధాన్యమునందు జేర్తు, రిం
కేల వచింప నమ్మిన
శించిన దమ్ము వరాయివారి కీ
బాలిశ వృత్తి చేత మన
మ్ము వులన్ గొన జంకు వారికిన్"

ఈ దుర్వ్యయం మార్దామా—కుముద్వతి (పాలెక్కు కంకాలం కొట్టుకుపోతూనే ఉంటుంది. నన్ను చేసిన తారు రోడ్డు నేటికి లేచిపోతుంది.

వేలును లక్షలన్ ధనము
వెచ్చ మొనర్చి రచించినట్టి కా
ర్యాలయ మందిరాలొక శ
రత్తునకే—క్షమియింపవచ్చునే—
పిలుట యెటి కయ్యలు వి
శ్రీగ్రము లాటయు? నిజనిర్మలం
ద్రాలుతగాదె? చేయుదను
నా యిటు దుర్వ్యయుమల్ సరవ శీ."

వీటికి విరుగు దేమిటి? చిత్తశుద్ధి, ఉత్తమ బుద్ధి. అప్పుడు గాని దేశం బాగుపడదు.

"అతని దిద్దలన్ నిడి,
యుర్మము భోగము బాసి బందిభా
వాలకు ప్రీతితోడ ఒని
నారు, స్వరాజము బొందగోరి ప్ర
ణాలను పిడినారు మన
వాయకులెందరో, యీ మహాత్ములో
పేలన సేయగావలయు
వారిం యాత్మలు సంతసిల్లునన్."

ఈ శతకం పీఠికలో శ్రీ ఎస్వీరా రావు వార్యులవా రన్నట్టు "దీని కింతట నింతట తుదిమొదలన్నట్టు కానరాదు. ప్రజలలో చైతన్యము కలుగవలయును. ఇట్టి శతకములు, ఉపన్యాసములు మిమర్శనలు ప్రజలలో నట్టి చైతన్యమును గలిగించగలవని ఆశించుచున్నాను." వెల: అర్ధ రూపాయి, ప్రాప్తిస్థానం: గ్రంథకర్త, పెమ్మకొండ—అనంతపురం జిల్లా.

—రామచంద్ర.

తీరని ఋణం

రచన: శ్రీ వద్దమూడి గోపాలకృష్ణయ్య.

ఇది పిల్లల నాటకం. ఈ పిల్లల నాటకంలో రచయిత ఒక ముఖ్య సమస్యను చక్కని చిన్న కథలో యిమిడ్చి మనోహరంగా చర్చించారు. ఆ సమస్య అస్పృశ్యత. గాంధీజీ తన జీవిత కాలంలో పరిష్కరించడానికి పెద్ద ప్రయత్నం చేసిన సమస్యలలో యిది ఒకటి. అస్పృశ్యత పట్టణాలలోను, పల్లెలలోను లేకున్నా గ్రామాలలో యిప్పటికీ వున్నది. నాగరికత ప్రబలినా, మత, వర్ణాంతర వివాహాలు జరుగుతున్నా, యిప్పటికీ ఈ సమస్య తీరక పోవడానికి సంఘంలో పూర్తిగా హృదయ పరివర్తనం రాక పోవడమే కారణం.

రామం, గోపాలం, సుందరం, జగదీశ్, కృష్ణయ్య, రాజేశ్వరరావు ముంజికోసం పొలం వెళ్లి తిరిగివస్తూ ఏరులో స్నానాలు చేసినప్పుడు సుందరం మునిగిపోతే కోటిగాడు పిల్లలోకిదూకి యింటికి తీసుకువస్తాడు. సుందరం తల్లి రాజ్యలక్ష్మమ్మ సవాతవారపరురాలు కోపంతో మండిపడుతుంది. కాని పిల్ల, కాంతమ్మవచ్చి కుల వివక్షత తగదని బోధించి, ఆమె మనస్సు మారుస్తారు. కోటిగాణ్ణి రాజ్యలక్ష్మమ్మ పిలిచి భోజనం పెట్టి, కొత్త బట్టలిస్తుంది.

గ్రామసీమల సుందర వాతావరణాన్ని, అక్కడి జీవిత విధానాలను, మాట తీరును శ్రీ గోపాలకృష్ణయ్యగారు ఎంతో చక్కగా, సహజంగా చిత్రించారు. వివోదంతోపాటు విజ్ఞానాన్ని కూడా వెదజల్లే చిన్న నాటకమిది. రచయిత ఈ నాటకాన్ని ఆంధ్రప్రదేశ్ మంత్రి శ్రీ డి. సంజీవయ్యగారికి అంకితమీయడం గమనార్హమైన విషయం.

క్రౌన్ సైజు 50 పేజీలు. గ్లేజు కాగితంపై అందమైన ముద్రణ. మూల్యం. 75 నయా పైసలు. ప్రచురణ: అద్దేపల్లి అండ్ కో, నవజ్యోతి ప్రెస్, రాజమహేంద్రవరము.

నేటి బాలలే రేపటి పౌరులు

రచన: శ్రీ శ్రీశైలం.

ఇందులో బాలబాలికలు, వారు వయోజన పాత్రుల్, పౌరస్వత్వం పొందిన పిదప దేశ పరిపాలన వ్యవస్థలో నిర్వహించవలసిన విధులు, భారత రాజ్యాంగంలోని ముఖ్య విషయాలు, భారత జాతీయ నాయకుల జీవిత విశేషాలు బాలలకు సులభంగా అర్థమయ్యే చిన్నచిన్న మాటలలో చక్కని చిత్రాలలో, దేశనాయకుల చిత్రపటులలో వివరించబడినవి.

క్రౌన్ సైజు. 66 పేజీలు. గ్లేజు, కాగితంపై త్రివర్ణ ముఖ చిత్రంతో సుందరమైన ముద్రణ, మూల్యం: ఒక రూపాయి, ప్రచురణ: భవానీ పబ్లిషింగ్ హౌస్, విజయవాడ—1.

బాలనాగమ్మ

రచన: శ్రీ నాగశ్రీ.

ఆరు అంకముల నాటకం.

తరతరాలుగా ఆంధ్ర ప్రజల మన్నన అందుకొన్న బాలనాగమ్మ కథ నాటకరూపంగా వెలువరించబడినది. రచన బాగున్నది.

డెమ్మీ సైజు. 96 పేజీలు. వెల: రూపాయి పావలా. ప్రచురణ: ఆంధ్రరత్న బుక్ డిపో, తెనాలి.

బలేపెళ్లి

రచన: శ్రీ గన్నిపెట్ట వెంకటేశ్వరరావు.

సీంపో అర్టు థియేటర్స్ పేరున నాటక ప్రదర్శనకు ఉపక్రమించిన సీంపో, ప్రభాకర్, శుదన్, ఆషా మొదలైనవారు ఈ నాటకంలో పాత్రలు.

మదన్ ఆషాను ప్రేమించి పెళ్లి చేసుకున్న సంఘటన

ప్రభావాంశంగా మనిషి జీవితపు నాటక రూపంలో చిత్రింపబడింది.

క్రౌన్ సైజు. 94 పేజీలు. మూల్యం రూపాయి పావలా. ప్రతులకు: జక సాహితి, తెనాలి అని వ్రాయవలెను.

పండిట్ డి. గోపాలాచార్య

రచన: డాక్టర్ డి. వి. వి. ఆచార్య ఎం. బి. పి. ఐ. యమ్.

60 సంవత్సరాలుగా దేశంలో ప్రసిద్ధి పొందిన వైద్య సంస్థలలో ఒకటైన ప్రస్తుతం శ్రీ త్రివం జరుపుకుంటున్న ఆయుర్వేదాశ్రమ సంస్థకులు, ప్రసిద్ధ ఆయుర్వేదవైద్యులు, పండితులు కీర్తిశేషులైన డి. గోపాలాచార్యులుగారి జీవిత చరిత్ర యిది.

ఆయుర్వేద వైద్య ప్రవర్తకులు శ్రీ గోపాలాచార్యులుగారు చేసిన కృషి, ఆయన జీవితంలోని విశేషాలు ఘట్టాలు, పరిశోధనలు ఈ గ్రంథంలో విపులంగా వ్రాయబడినవి.

శ్రీ విశ్వనాథ గ్రంథ మండలిలో ఆకర్షణీయంగా వెలువరించబడింది.

క్రౌన్ సైజు. 150 పేజీలు, గ్లేజు కాగితంపై ముద్రణ, వెల మూడు రూపాయలు. ప్రచురణ: శ్రీ విశ్వనాథ గ్రంథ మండలి, పిఠాపురం, గుంటూరు జిల్లా.

ఈ కన్య అమ్మబడును

రచన: శ్రీ వడాల.

వెయ్యిన్నొక్క రాత్రుల సీరియల్‌లో యిది నాలుగవ భాగం.

ఈ భాగంలోని కథలు, యింతకు ముందు వెలువడిన మూడు భాగాలలోని కథల కతనే ఎంతో రమణీయంగా వున్నవి.

1/12 క్రౌన్ సైజు. 96 పేజీలు. మూల్యం 75 నయా పైసలు.

ప్రతులకు: ఆంధ్రశ్రీ పబ్లికేషన్స్, మద్రాసు 17 అని వ్రాయాలి.

భార్య

రచన : శ్రీ సులోచన.

భార్య, తోలబొమ్మలు, మగ అనే మూడు కథల సంపుటి యిది. తమ వలచిన భర్త తమకు కాకుండా పోతున్నాడేమో అన్న అనుమానలోలైన రాజ్యంకత మొదటిది. తెలివి, అందంకల భార్య పద్మ చెప్పినా విజ్ఞత అమ్మ పాత్రైన అంధభర్త సూరయ్య కథ రెండవది.

భూషయ్యతో విరోధంకొద్దీ, అతని కొడుకు పెళ్లికంటె ముందుగా తన కూతురు పెళ్లి చెయ్యాలన్న పంతంతో పీలకంఠయ్య పిచ్చివాడుగా మారిపోయిందీ తెలుపుతుంది 'మగ'. మూడో చక్కని కథలు. ఎంతో బాగున్నవి. క్రౌన్ సైజు. 96 పేజీలు. రంగుల ముఖచిత్రం. వెల : ఒక రూపాయి. ప్రాప్తిస్థానం : మిత్ర గ్రంథమాల, 3/199, ధనలక్ష్మి రోడ్, హిందూపురం.

ప్రణయపిపాస

రచన : శ్రీ కె. వి. బాబు.

పుట్టినవుడే తల్లిని, తదుపరి తండ్రిని కోల్పోయి, తండ్రి మిత్రుడైన బాలాయుతి యింట పెరిగిన పరాలు (ప్రపీద్) పెద్దబాలై తాను బాల్యంనుంచి ప్రేమించిన రంగ మను పెండ్లాడలేక, దేశంవదిలి కలకత్తా వెళ్లి — అక్కడ రాధాదేవిలో నిస్వార్థ ప్రేమమన్న అనుభవమని విచిత్ర కథ. తనన బాగుంది.

పాకెట్ సైజు. రంగుల ముఖచి